# మీకాలు

# ప్రేమ చేదుగా మారినప్పుడు

## (18:20, 27; 19:11-17)

మానవ జీవిత అనుభవాలలో దాదాపు అన్నింటికి మొదటి సమూయేలు తాకుతుంది. ఈ పుస్తకంలో "ప్రేమ కలాపము" సంభవిస్తుంది. నేటి మార్కెట్‌లో చాలా అమ్ముడుపోయే వివరాలు పన్నాగాలతో ఈ ప్రేమ గాధ నిండి ఉంది. ఈ కథలో యిద్దరు యువ ప్రేమికులు, పలు విధములైన సంఘర్షణలు, దురాలోచనలు, ఉద్వేగ సంబంధమైన శిఖర విషయాలు, అగాధాలు, అపాయాలు మొదలైనవన్నీ ఉన్నాయి. చదవడానికి ఆసక్తికరమైన కథ. కాని తెరదిగేటప్పటికి ఈ జంట కథ "సుఖాంతం" కాలేదు. ఆనంద కరమైన అంతంగా అది ఉండేదే, కాని "ప్రేమకు" తగిన స్థానం దొరక్కపోవడం వల్ల చేదు అనుభవాలు వచ్చి అవాంఛనీయ సంభవాలు జరిగాయి.

వైవాహితపు ప్రేమ బంధాలను దురభిప్రాయంతో తోసివేయడం ఒక విషాదకరమైన వాస్తవం. ఆనందదాయకమైన గృహము అనేక సార్లు చేదు యుద్ధ భూమిగా మారుతూ ఉంటుంది. సోక్రటీస్ భార్యయైన జాంటిపే, కోప స్వభావం గలది. ఒకసారి, తన కోపోద్రేకము ప్రేరేపించి అమె అతని మీద విరుచుకుపడగా, సోక్రటీస్ వెళ్లి యింటి ముందున్న మెట్లమీద కూర్చున్నాడట. తన చిరాకును సయితం పట్టించుకోని అతని ప్రవర్తన ఆమెను యింకా వెర్రెకించిందట. ఆమె కోపంలో మిద్దెమీదికి వెళ్లి నీళ్ల కుండను అతనిపై కుమ్మరించిందట. అంత ఉరుమైతేనే వర్షం కురిపించగలదంటూ సోక్రటీస్ కేవలం నవ్వుకున్నాడట!

యెష్షయి కుమారుడైన దావీదు, సౌలు కుమార్తెయగు మీకాలు - అనే ప్రేమికులు - మనందరం జాగ్రత్త వహించ వలసిన బహు విషాదకరమైన పాఠాన్ని నేర్పిస్తున్నారు:

### వివాహం

గొల్యాతు చనిపోయిన తరువాత కొద్ది కాలానికే వారిద్దరు కలిసికున్నారు. ఆ మహా బలశూరుని చంపినందుకు దావీదుకు సౌలు కుమార్తెయైన మేరబు భార్యగా అవుతుందని వాగ్దానం జరిగింది. అయితే సౌలు అసూయ, భయము, యింకను అనేక విధంలైన దురాలోచనలు సౌలు ఇచ్చిన వాగ్దానాన్ని తప్పేలా చేసాయి. దానితో మేరబు మరొకనికి భార్యగా అయింది. తన చిన్న కుమార్తె దావీదును నిజముగా ప్రేమించిన వార్త సౌలుకు చేరింది. దావీదును చంపించడానికి సౌలు ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలను కున్నాడు (18:20-25). మీకాలును తన భార్యగా చేసికొనడానికి దావీదు ఏం చేయడా నికైనా సిద్ధపడ్డాడు (18:27). వీరోచితంగా అతడు ఆమెను వరించాడు. వాళ్ళకు

"పరలోకమందు ఈ వివాహం జరిగింది" అన్న పుకారు ఇశ్రాయేలులో ఆరంభమయ్యింది!

దావీదుపై సౌలు చేసిన హింసా కాండకు వారు ఎలా స్పందించారో దానివల్ల వారి ప్రేమ రుజువు చేయబడింది (19:11-17). సౌలు చేసిన హింసకాండ మనస్సాక్షికిగల పరిమితిలన్నింటిని తెంచివేసింది. చివరకు దావీదును శిక్షార్హునిగా ఎంచి అతనిని బహిరంగంగా చంపడానికే రాజు పూనుకున్నాడు. దావీదును స్వయంగా చంప లేకపోయిన రాజు (18:10), దావీదును పట్టుకొనడానికి ఉపాయం పన్నాడు. తన తండ్రి కుతంత్రాన్ని తెలిసికొన్న మీకాలు దావీదు తప్పించుకొని పారిపోయేలా, తన బొమ్మను మంచం మీదుంచి కప్పి దావీదు రోగగ్రస్థుడై ఉన్నట్టు చెప్పింది. ఆమె చేసిన మోసం బయటపడిన తరువాత, తనను తాను కాపాడుకొడానికి తన తండ్రికి అబద్ధం చెప్పింది. తప్పించుకొని దావీదు పారిపోయిన ఈ సంఘటనను దావీదు కీర్తన 59లో దాఖలు చేశాడు. దీనితో దావీదు దేశంనుండి వెడలిపోవడం ఆరంభమయ్యింది. మీకాలు దావీదునుండి వేరు చేయబడి, వేరొకని భార్యగా ఇవ్వబడింది (2 సమూ. 3:13-16). రమారమి 8నుండి 10 సంవత్సరాలవరకు ఈ ప్రేమికులు వేరుచేయబడ్డారు.

సౌలు మరణానంతరం దావీదు మీకాలులు తిరిగి కలిసికొన్నారు. వారు తిరిగి విడిపోవునట్టు వారిరువురికి చేదు అనుభవాలు ఎదురయ్యాయి. సౌలు చనిపోయాక అతని సింహాసనం వారసుడైన అతని కుమారునికి వెళ్లింది. అయినా, సౌలు కాలంలోని ఐక్యతగాని విశ్వాసంగాని ఎన్నడు సింహాసనానికి లేకుండా పోయింది (2 సమూ. 3:1). చివరకు సంప్రదింపులతో యుద్ధం చేస్తున్న రెండు పక్షాలు ఏకం అయ్యారు (2 సమూ. 2:12నుండి).

ఈ సంప్రదింపుల్లో దావీదు యొక్క తొలి షరత్తు మీకాలును వెంటనే తన వద్దకు చేర్చాలనేది. దావీదు అబ్నేరుతో యిలా అన్నాడు: "నేను నీతో నిబంధన చేసేదను. అయితే నీవు ఒకపని చేయవలెను; నా దర్శనమునకు వచ్చునప్పుడు సౌలు కుమార్తెయగు మీకాలును నావద్దకు తోడుకొని రావలెను; లేదా నీకు దర్శనము దొరకదు" (2 సమూ. 3:13). అతని "తొలి ప్రేమ" లోని మధుర స్మృతులు అప్యాయంగా భద్రపరచబడ్డాయన డానికి సందేహం లేదు. తన భార్య రాజు కుమార్తె గనుక వారి పునః సంగము దావీదును రాజు అంతస్థుకు పునరుద్ధరించింది. దీర్ఘ కాలంగా ఎదురుచూచిన వారి మరు కలయిక పది సంవత్సరాల ఎడబాటు తరువాత హెబ్రోనులో జరిగింది. మీకాలు కోసం వేచి ఉండడంలో దావీదు హృదయస్పందన, ఉద్వేగం ఎలాగుండెవో నీవు ఊహించగలవా? అతడు యిక్కడ తన తొలి ప్రేయసితో తిరిగి కలిసికోబోతున్నాడు. తనకు హాని కలిగే పరిస్థితిలో ఆమె అతన్ని కాపాడిన వనిత. ఎంత త్వరగా ఆమెతో కలిసికొనవీలౌతుందో అంత త్వరగా కలిసికోవాలని అతనికి ఉండడంలో ఆశ్చర్యం లేదు! అయితే కొన్ని విషయాల్లో మార్పు వచ్చింది.

పది సంవత్సరాల క్రిందట ఎంతో అల్పంగా ఉన్న విబేధాలు ఈ మధ్యలో పెద్దవ య్యాయ్. వారిద్దరూ ఒకేలా ఉంటే, వారి విలువలు ఎక్కువగా స్థిరపడిపోతాయి. వారు ప్రేమికులుగా కలుసుకునేటప్పుడు ఈ వ్యత్యాసాలు అంత ప్రాముఖ్యమైనవిగా గోచరించలేదు. "పెండ్లి చేసుకోవాలను కున్నప్పుడు," మొదట కొన్ని మాసాలు వారు

కలిసియున్నప్పుడు కూడా సమస్యలు, కలుగలేదు. ఇశ్రాయేలు దేశ చరిత్రలో ఒక పండుగనాడు ఈ వ్యత్యాసాలు పెదిగి పైకి వచ్చాయి. సున్నితమైన ప్రేమ చచ్చింది, మరియు చేదు అనుభవాలు పైకొచ్చాయి. "ఈ పెండ్లి పరలోకంలో జరిగింది" అనే సూచన అంతంలో విషాద సూచనగా మారిపోయింది (2 సమూ. 6:23).

## విషాదాంతం

వారి ప్రేమ మమకారాలు విచ్ఛిన్నమవ్వడానికి మీకాలు జీవితంలో కేవలం ఒక్క తప్పు మాత్రమే కనబడుతుంది. సాతానుకు కావలసింది కూడా ఒకే ఒక తప్పు అనే విషయం జ్ఞాపకముంచుకో. ఒక సాకుగా అతడు దాన్ని ఉపయోగించుకొని, నాశనమనే వరదను దానిగుండా వాడు పొర్లజేస్తాడు (యాకోబు 2:10).

మీకాలు యొక్క ఒకే లోపము ఆమె *దేవుణ్ణి తగినట్టు ఘనపరచడంలో విఫల మయ్యింది!* ఆమె వాంఛ గౌరవానికే గాని పరిశుద్ధత కొరకు కాదు; విగ్రహారాధన కొరకే గాని, నిజ ఆరాధన కొరకు కాదు. ఆమె సౌలు క్రింద తర్ఫీదు చేయబడింది. ఆ కాలంలో ప్రజలు దేవుని గూర్చి లక్ష్యపెట్టినవారు కారు (1 దినవృ. 13:3). బహిరంగ ఆరాధన అలక్ష్యం చేయబడింది, మత సంబంధమైన ఆసక్తి మృగ్యమైంది. దేవుని గూర్చి మీకాలుకు తెలుసు, కాని నిజంగా ఆమె దేవుని "ఎరిగింది" కాదు! తన "గృహ దేవతకు" సమానంగా ఆమె దేవుని తలంచింది (19:16). ఆమె మతం మూఢ నమ్మకం, ఆచారపు అలవాటు, ఉత్సాహపు లేమిగా మిగిలిపోయింది. ఆమె పెద్దదయ్యే కొలది దావీదు యొక్క భక్తిని ఆమె సహించలేకపోయింది! దావీదునందు ఒక వీరుని మాత్రమే ప్రేమించింది. ఆమె యెహోవాను నిర్లక్ష్యం చేసింది. తన దేవుడైన యెహోవా యెదుట అతడు ఇశ్రాయేలీయులలో తనను సమానునిగా చేసికొనడం గాని, దావీదు యొక్క అణకువగాని, పవిత్రమైన అతని ఉత్సాహాన్ని గాని ఆమె యిష్టపడింది కాదు (2 సమూ. 6:20).

ఆ చిన్న లోపం ఆమె ప్రేమను చేదుగా మార్చింది. నేటి వివాహాల్లో కూడా చేదు అనుభవాలకు రబసకు ఈలాటి అల్పమైనదే హేతువైయుంటుంది! ఆనందం ఆహ్లాదంగా ఉండవలసిన స్థానంలో గృహములందు అనేకులు చేదు అనుభవాలతో నింపబడి యుంటారు – ఎందుకంటె జంటలో ఒక్కరు మరిఒకరికంటె దేవుని ఎక్కువగా ప్రేమించడం హేతువైయుండవచ్చు. ఆలాటి గృహాల్లో, ఒకరినొకరు ప్రేమించుకొనడానికి నిబంధన చేసికొన్న దంపతులలో – నిత్యత్వపు ఏర్పాటు వైపు దూసికొని పోతుంటారు! దేవుని కొరకు బలీయమైన ప్రేమ విశ్వాసాలతో వివాహాన్ని ఆరంభించిన అనేకులు "సమాధానంగా" ఉండాలనే భావంతో క్రమంగా తమ దృఢ విశ్వాసాన్ని బలి చేస్తారు. అట్టిది జీవితంలో ఎక్కువైన కలతను పొందడానికే!

వివాహమనే ముఖ్యమైన నిర్ణయాన్ని తీసుకోబోయేవారందరూ, జీవితాంతం మనసులను కలిపి ఉంచే ఈ బంధానికి ముందు అవాంఛనీయమైన మార్పులు కలుగకుండా చూసుకోవాలి.

## ఫలితాలు

మతపరంగా వేరుపడిన కుటుంబం యొక్క విషాదాంతాన్ని గూర్చి ఈ కథ ప్రత్యేకించి చెప్పింది. వివాహ బాంధవ్యం విభజింపబడి ప్రత్యేకమైన ఫలితాలు సంభవించినప్పుడు, భార్య భర్తల నడుమనున్న బీట పగులు విశాలమై స్థిరంగా నాటుకుపోతుంది.

**గర్వము అహంకారముతో కూడిన స్వభావం కన్పిస్తుంది.** మీకాలుకు రాజరికపు జీవితం కావాలి, "సామాన్యమైన ప్రజలతో" తనకు ఏ సంబంధం ఉండకూడదు. మన తీర్మానాల విలువ మన అభిప్రాయాలతో సన్నిహితంగా అతుకబడి ఉంటాయి. విశ్వాస విషయంలో యిద్దరు ఏకీభవించలేకపోయినప్పుడు, జీవితపు విలువల విషయంలో కూడా వారు సమ్మతి లేక ఉంటారు. దావీదు యొక్క భక్తి మీకాలు యొక్క రాణివాసపు హోదాకు ప్రతికూలంగా ఉంది. ఎందుకంటె, అతడు సామాన్యులతో స్వేచ్ఛగా కలిసిపోయాడు. మీకాలు (దావీదు యొక్క భార్యవలె గాక,) "సౌలు యొక్క కుమార్తెగా" తన్ను తాను చూచుకొంది ఆమె విలువలు దానిపై ఆధారం చేసికొంది.

**పరిహాసపు పలుకులు, బాధాకరమైన మాటలు ఒకరికి విరుద్ధంగా మరొకరు విసరడం.** పండుగ దినం దావీదు జీవితంలో బహు ఆనందదాయకమైన రోజు. అతడు తన యింటివారిని దీవించడానికి తిరిగి వస్తున్నాడు (6:20). ఆనందదాయకమైన పండుగ సంతోషాన్ని అతడు ఎదురు చూచి వచ్చాడు. అయితే అతడు "కందిరీగ గూడు" లోనికి నేరుగా నడిచాడు! తాను తొలిగా విన్న వందన వచనం పరిహాసపు పలుకులు, బాధాకరమైన మాటలే. ఆమె ఈ మాటలు చెప్పేటప్పుడు కోపం పుట్టించునదై యిలా అంది: "హీనస్థితిగల పనికత్తెలు చూచుచుండగా వ్యర్థుడొకడు తన బట్టలను విప్పి వేసినట్టుగా ఇశ్రాయేలీయులకు రాజవైన నీవు నేడు బట్టలను తీసివేసి యెంత ఘనముగా కనబడితివి" (2 సమూ. 6:20). ఇతరుల యెడల అసహ్యతను కనుపరచడంలో హెబ్రీలో "వ్యర్థుడు" అనే పదం బలమైంది. ఆమె అతనిని "ఖాళీ తలగా ఉన్న బుద్ధిహీనుడు" అని పిలిచింది (మత్తయి 5:22తో పోల్చి చూడు). కీర్తన. 52:2; 57:4లను, లేదా 120:3లను వ్రాయడానికి ఈ మాటవల్లనే "లోచూపును" కలిగి ఉండవచ్చు. తన బట్టలను విప్పివేసినట్టుగా మీకాలు దావీదు మీద నేరం మోపింది. అతడు చేసింది కేవలం రాజ వస్త్రాలను తీసివేసి సాధారణమైన పౌరుడుగా బట్టలు వేసికోడం. ఈలాటి పరిహాసపు మాటలు బాధాకరమైన పలుకులు దురదృష్టావశాత్తు దావీదు మీకాలువంటి దంపతుల మధ్య సర్వ సాధారణమై పోయాయి.

**గ్రహింపు లోపము, దురభిప్రాయము చివరిగా దూరమైపోవడం జరుగుతుంది.** దావీదువలె దేవుని ప్రేమించకపోవడంవలన, ఆరాధనలోని ఆసక్తిని గూర్చి మీకాలు ఏమియు ఎరుగలేకపోయింది. ఆమె అతనిని తృణీకరించింది (6:16), అందులో ఆమె గాఢమైన ద్వేష భావం గోచరిస్తుంది. అనేకమంది క్రైస్తవులు అటు భర్తవలన గాని, యిటు భార్యవలన గాని ఆత్మ సంబంధమైన స్థితిని కోల్పోయినవారైయుంటారు. వివాహంలో విశ్వాసం యొక్క వ్యత్యాసం దాటలేనంత పెద్ద అడ్డుబండగా మిగిలిపోతుంది. సాధారణంగా దేవుని విషయంలో రాజీపడి భర్త లేక భార్యతో సమాధానంగా ఉండడమో –

లేదా దేవునితో సమాధానంగా ఉండి భార్య లేక భర్తతో విరోధం తెచ్చుకొనడమో జరుగుతుంది.

దావీదు మీకాలువంటి అనేక వివాహాలలో ముగింపుగా అగాధం దుస్తరమై – మరియు గాయాలు మానడం కష్టమౌతాయి. ఒంటరిగా మిగిలిపోవడం తటస్థించుతుంది.

## ముగింపు

మీకాలు "దేవుని హృదయానుసారురాలై" ఉండినట్టయితే, ఎలాంటి ముగింపు ఉండియుండేదో! దావీదు మీకాలులు భార్య భర్తలుగా ఉండ మానుకున్నారు – మరియు వారు విడిపోవడం ఖాయమైయుంది (2 సమూ. 6:23). 2 సమూ. 21:8లో ఆమెకు అయిదుగురు కుమారులున్నట్టు (KJV) చెప్పబడింది, అయితే వీరు మేరబు కుమారులైయుండవచ్చు. కాలక్రమంలో, మీకాలు తన సహోదరి కుమారులను పెంచియుండవచ్చు.

ఒకప్పుడు ఎంతో ప్రేమగా ఉన్న ఈ బంధం ఎలా విషాదాంతం అయిందో! అనేకులు నేడు అదే మార్గంలో నడవడం ఎంత దుఃఖకరం!

విశ్వాసపు సమానత్వం లేకుండ యిద్దరు కలిసి జీవించ ప్రయత్నించినందున వారి ప్రేమ కలాపం నాశనంతో అంతమయ్యింది. క్షమించలేని, అహం కేంద్రంగా, గర్వం, పదునైన నాలుక, పరిహాసం, కోపోద్రేకం, సహనం లేకపోవడం అనే మాటలతో వారి వివాహాన్ని వర్ణింపవచ్చు.

కుటుంబం విశ్వాసంగా ఏకమైయుండడం ఎంత ముఖ్యమో – దేవుని పరిశుద్ధ గ్రంథం యొక్క ప్రతి విద్యార్థి బహు తీవ్రంగా గుర్తించాలి. క్రైస్తవ యువకులు క్రైస్తవులనే తమ వివాహపు జంటలుగా కోరుకోవాలని మనం అర్థిద్దాం. తమ గృహములలో దావీదు మీకాలుల కుటుంబ పరిస్థితులు నెలకొనకుండునట్లు, చేదైన విషాదాంతం చేరకుండునట్లు మన యువకుల హృదయాలలో సాధ్యమైనంతవరకు ఈ సూత్రాలను నాట ప్రయత్నించుదాం.